
# గంగిరెద్దులాట

గంగిరెద్దులాట ప్రస్తావన పురాణ కాలం నుంచి ఉంది. వినాయకుని కథలో గజాననుడను రాక్షసుడు తపస్సు చేసి తన కోర్కెగా శివుని తన రొమ్మునందు ఉంచుకొనుట. పార్వతీదేవి కోర్కెపై విష్ణువు నందికి గంగిరెద్దు వేషం ధరింపచేసి విష్ణువే స్వయంగా గజాననుని యెదుట గంగిరెద్దుతో నాట్యం చేయించుట. ఆ నాట్యానికి సంతసించి వరం కోరుకొనమనగా గంగిరెద్దును ఆడించుచున్న మహావిష్ణువు శివుని ఇవ్వమని కోరుట అంతట ఆ రాక్షసుడు విష్ణువుని గుర్తించి నమస్కరించి, తన రొమ్మును చీల్చి శివుని తీసికొనమని చెప్పట, అంతట నంది తన శృంగములతో గజానుని రొమ్ము చీల్చి శివుని బయటకు రప్పించుట. ఇంకా పురాణకాలంలో చాలాచోట్ల గంగిరెద్దులాట ప్రస్తావన ఉంది.



గ్రామాలలో రైతులు ఆవుదూడ సరిగా సుడులు లేక పుట్టినప్పడుగానీ లేక వారిపెద్దవారు ఎవరైనా చనిపోతే వారి జ్ఞాపకార్థంకానీ ఆవుదూడను గంగిరెద్దువారికి ఇచ్చేడివారు. ఆ దూడను తీసుకువెళ్లి 6 నెలలపాటు లేక ఒక సంవత్సరం శిక్షణ ఇప్పించెదరు. ముందు శారీరక బలం పెంచుటకు శిక్షణ అనగా ఎంతదూరమైనా బురదలోనైనా, రాళ్లలోనైనా, నడుచుట తర్వాత చెప్పిన సూచనల ప్రకారం ప్రదర్శించుటకు శిక్షణ, ఇప్పిస్తారు. తరువాత మేళానికి అనుగుణంగా నృత్యం చేయట నేర్పుదరు. ఆ విధంగానే గంగిరెద్దు ఆడించు మనిషికి కూడా తన ఛాతీపై గంగిరెద్దును నిలబెట్టుట మొదలయిన వాటికి శిక్షణ పొందుతారు. ఆ తర్వాత గంగిరెద్దును ఆడించుచూ గ్రామాలు తిరుగుతారు. గ్రామాలలో గంగిరెద్దులాటలు విడిరోజులకన్నా సంక్రాంతి నెలరోజులలో ఎక్కువగా ఉండును. సంక్రాంతి నెలరోజులు గ్రామాలలో గంగిరెద్దులను ప్రతి ఇంటికి తిప్పచూ వారిచ్చిన పారితోషికము తీసుకొనుట జరుగును.

రాత్రివేళలలో చెరువు ప్రక్కనగానీ ఏదైనా ఖాళీస్థలములలో గంగిరెద్దులాట ప్రదర్శన జరుగును. ఈ ఆటలోని వాద్యాలు (1) సన్నాయి -2, (2) శృతి - 1, (3) డోళ్లు -2. ఆటగాళ్లు ఊర్ధ్వ పుండ్రాలు ధరింస్తారు. ఎద్దు వీపుపై రంగుల కంబళీ వేసి అలంకరణ చేసెదరు. ఎద్దువెళ్లమంటే వెళ్లటం రమ్మంటే రావటం, ఏ విధంగా సూచన యిస్తే ఆ విధంగా చేస్తుంది. ఆడించే మనిషిపై ఎక్కి నృత్యం చేయటం. అన్నిటికన్నా ముఖ్యమైన ప్రదర్శన ఆడించే మనిషి ఎద్దునోట్లో తలపెట్టుకొని తిరగడం వంటివి.

పెళ్లి అయిపోయిన తర్వాత పెళ్లి బాసికాలు గంగ్గిరెద్దుకు కట్టిన శుభం జరుగుతుందని ఒకనానుడి ఉంది. అందువలన పెళ్లి అయిన తర్వాత బాసికాలు గంగిరెద్దుకు కడతారు. శుభకార్యములప్పడు కూడా గంగిరెద్దు వారిని సత్కరించెదరు.